నేటి దినపత్రిక
సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం | 16 అక్టోబర్ 2024 | పేజీలు 8

## పునరావాస కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి

**కమిషనర్ సూర్య తేజ**




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఇబ్బంది పడకుండా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 13 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, బాధిత ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని నగరపాల సంస్థ కమిషనర్ సూర్య తేజ తెలియజేశారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులతో మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి ఆయన మాట్లాడారు. రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలలో ప్రజలకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, పారిశుధ్యం తదితర సదుపాయాలను కల్పించి అవసరమైన అన్ని చర్యలను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని సూచించారు. ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో -మిగతా 6లో

### వైసీపీ నాయకులు..

## ప్రజలకు అందుబాటులో ఉండాలి

**వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి పిలుపు**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో భారీ వర్ష సూచనతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండి, అవసరమైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో భారీ వర్ష సూచన నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండి, అవసరమైన సేవలు అందించడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజలకు భారీ వర్షాలు, ఈదురు గాలుల పట్ల సమాచారం ఇచ్చి, అవగాహన కల్పించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వంటి కార్యక్రమాలు చేయాలన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా ఇంటి పట్టునే ఉండేటట్టు చూడాలన్నారు. తరలించిన ప్రజలకు భోజన సదుపాయం కల్పించాలని తెలిపారు. ప్రజలకు బయటకు వెళ్లకుండా తగు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రజలు, పశువులు కరెంట్ స్తంభాలు, చెట్ల కింద నిలబడకుండా చూడాలన్నారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున రైతులు పొలాల్లోకి వెళ్ళకుండా, ఇంటి వద్దనే ఉండేలా వారికి తెలపాలన్నారు. కరెంటు స్తంభాలు తాకకుండా, కరెంటు సమస్యలు ఉన్న ప్రాంతాలలో అధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పసిపిల్లలు, బాలింతలు అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను గుర్తించి, అవసరమైన పాలు, పదార్థాలు సరఫరా చేయాలన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవసరమైన మందులు -మిగతా 2లో



## గుడ్ బై టు ప్రభుత్వ మద్యం..

# వెల్‌కమ్ టు ప్రైవేట్ మద్యం !

- మంగళవారంతో మూతపడనున్న ప్రభుత్వ మద్యం దుకాణాలు
- నేటి నుంచి అందుబాటులోకి వస్తున్న ప్రైవేట్ మద్యం దుకాణాలు
- నేటి ఉదయం 10 గంటలకు తెరుచుకోనున్న కొత్త వైన్ షాపులు
- లాటరీ ద్వారా సోమవారం మద్యం దుకాణాలను కేటాయించిన ప్రభుత్వం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఏపీలో గత ఐదేళ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ మద్యం దుకాణాలు మంగళవారంతో మూతపడనున్నాయి. నేటి నుంచి ప్రైవేట్ వైన్ షాపులు తెరుచుకోనున్నాయి. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఎక్సైజ్ పాలసీలో భాగంగా.. మొత్తం 3,396 మద్యం దుకాణాలకు టెండర్లను ఆహ్వానించారు. లాటరీ పద్ధతి ద్వారా సోమవారం మద్యం దుకాణాలను కేటాయించారు. మద్యం దుకాణాలను సొంతం చేసుకున్నవారు నేటి నుంచి షాపులను తెరుచుకోవచ్చు. ఈరోజు ఉదయం 10 గంటలకు కొత్త వైన్స్ తెరుచుకోనున్నాయి. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వైన్స్ తెరిచి ఉంటాయి. మద్యం షాపుల కోసం ఏపీ నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా ఆన్ లైన్లో దరఖాస్తులు వచ్చాయి. అమెరికాతోపాటు మరి కొన్ని దేశాల నుంచి కూడా అప్లికేషన్లను వేశారు.

### భారీ వర్షాలు, వరద ముప్పును..

## ఎదుర్కొనేందుకు సన్నద్ధం : ఎస్పీ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** రానున్న భారీ వర్షాలు, వరద ముప్పును ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం సన్నద్ధంగా ఉందని ఎస్పీ జి.కృష్ణ కాంత్ తెలిపారు. పొంగి పొర్లుతున్న వాగులు, వంకల వద్ద ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బారికేడ్లు ఏర్పాట్లు, ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను ఇతర శాఖల సమన్వయంతో సురక్షిత ప్రాంతాలకు తరలింపు చర్యలు చేపట్టామన్నారు. దక్షిణ బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడి తీవ్ర వాయుగుండంగా, అది బలపడి తుపానుగా మారే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ నిపుణులు అంచనా, జిల్లాకు భారీ వర్ష సూచన హెచ్చరికలకు అనుగుణంగా జిల్లా పోలీసు అధికారులు గుర్తించిన -మిగతా 2లో

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** భారీ వర్షాలు కారణంగా నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న 2రోజులు అత్యంత కీలకమని ఆ 2రోజులు అధికారులు, నాయకులు ఇదే సమన్వయంతో పని చేయాలి సూచించారు. నియోజకవర్గస్థాయి సమాచారాన్ని ఎప్పటికప్పుడు నాకు అందించాలని కోరారు. రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గ ప్రజలు, స్థానికులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా కోవూరు నియోజకవర్గంలోని అధికారులు, నాయకులు ఎంతో సమన్వయంతో పనిచేస్తున్నారనీ కొనియాడారు. కావున అధికారులు, నాయకులు గత 2రోజుల నుంచి ఎలా అయితే సమన్వయంతో పని చేశారో, ఈ రెండు రోజులు కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, తీర ప్రాంత పంచాయతీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. నియోజకవర్గస్థాయిలో -మిగతా 2లో

## అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

- ఉల్లాస్ కార్యక్రమాన్ని పక్కాగా అమలుచేయాలి
- నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అక్షరాస్యతతోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయి అధికారులతో కలెక్టరేట్లోని తన చాంబర్లో మంగళవారం కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉల్లాస్ కార్యక్రమం అమలుకు జిల్లాకు 19,178 మంది నిరక్షరాస్యులను అభ్యాసకులకు తీర్చిదిద్దడం లక్ష్యంగా -మిగతా 2లో


# చెంచులక్ష్మి కుటుంబాన్ని ఆదుకుంటాం : ఐటీడీఏ పీఓ పరిమళ

**రాపూరు, మేజర్‌న్యూస్ :** భర్త నిర్బంధంతో ఆత్మ హత్యకు పాల్పడిన గిరిజన మహిళ చెంచులక్ష్మి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకొంటామని ఐటీడీఏ పీఓ పరిమళ తెలియజేశారు. ఈ మేరకు యానాది సంఘ నాయకులతో కలసి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆమె సిమెంట్ బ్రిక్స్ యజమాని వెంకట సుబ్బారెడ్డి భర్తను నిర్బంధించడంతో ఆత్మహత్య చేసుకున్న చెంచులక్ష్మి భర్త రవీంద్ర అలియాస్ దావీదుని ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. దావీదు ఇచ్చిన సమాచారం ఆధారంగా స్టేట్మెంట్‌ని రికార్డ్ చేశారు. కాలనీ గిరిజనులు మాట్లాడుతూ.. బట్టి యజమాని మీద బాండెడ్ లేబర్ కేసు పెట్టించడంతోపాటు ప్రభుత్వం తరపు నుంచి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్టర్‌కి నివేదించి కలెక్టర్ ఆదేశాను సారం బాధిత కుటుంబ సభ్యులను ఆదుకుంటామని ఐటీడీఏ పీఓ పరిమళ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య, తిరుపతి జిల్లా అధ్యక్షుడు తలపల చెంచు మల్లికార్జున రావు,



మహిళ అధ్యక్షురాలు చెంబేటి ఉష, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇండ్ల మల్లికార్జున, జై భారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి తలారి నాగ రాజు, నవజీవన్ ఆర్గనైజేషన్ తరపున రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎన్‌జీజీఓస్ అసోసియేషన్ కార్యవర్గంకు ఎన్నికలు




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఏపీఎన్‌జీజీఓస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గంలో ఏర్పడిన ఖాళీ పోస్టులలో మంగళవారం కో ఆప్షన్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు అధ్యక్షతన జరిగింది. ఈ ఎన్నికలకు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కేవీ శివారెడ్డి ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అయిన కామ్రేడ్ కిలారు జగదీశ్వర రావుని నియమించడం జరిగింది. ఈ ఎన్నికలలో జిల్లా కార్యదర్శిగా జలవనరుల శాఖ నుండి గాదిరాజు రామకృష్ణ, జిల్లా కోశాధికారిగా ఆరోగ్య శాఖ నుండి వీఎంవీ ప్రసాదరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జిల్లా పరిషత్ శాఖ నుండి లక్కాకుల పెంచలయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా ట్రెజరీ శాఖ నుండి పి.కిరణ్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ నుండి పులి సతీష్ బాబు, సంయుక్త కార్యదర్శిగా జలవనరుల శాఖ నుండి ఏవీ కృష్ణ కుమార్‌లను జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని తాలూకాల అధ్యక్ష కార్యదర్శుల అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు అందరూ పై పోస్టులను ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాధ్యక్షులు ఆంజనేయ వర్మ, ఉపాధ్యక్షులు కరుణమ్మ, మధు, కృష్ణంరాజు, శ్రీధర్, జిల్లా సంయుక్త కార్యదర్శులు గిరి, విజయకుమార్, రాజేంద్ర ప్రసాద్, సువర్ణ జిల్లా మహిళా విభాగం చైర్ పర్సన్ చిన్నమ్మ, స్వర్ణలత, అన్ని తాలూకాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# గంధ మహోత్సవంలో ఇంతియాజ్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని కొడవలూరు మండలం యల్లాయ పాలెంలో హజరత్ సయ్యదినా గౌసే అజం మహబూబ్ - ఎ- సుబహానీ. పిరో కేపిర్ పిర్ లాసాని జగద్గురు స్వాములు వారి 14వ గంధ మహోత్స వంలో ముఖ్యఅతిథిగా మదీనా వాచ్ గ్రూప్ అధినేత షేక్ ఇంతియాజ్, వారి కుమారులు షేక్ షోయబ్ షేక్ ఉస్మాన్ పాల్గొన్నారు. సోమవారం అర్ధరాత్రి జరిగిన గంధ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. వారికి దర్గాకమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అదే విధంగా ప్రజల అందరితో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా కలిసి ఉండాలని అందర్నీ కలుపుకుపోవాలని చాలా మంచి దువా జరిగిందని ఈ సంవత్సరం చాలా గొప్పగా చేశారని గ్రామ ప్రజలందరూ వాళ్ళ కోరికలు ఆ స్వామి నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమానికి తనను ముఖ్య



అతిథిగా పిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ షోయబ్, షేక్ ఉస్మాన్, దర్గా కమిటీ సభ్యులు షేక్ జమాలుద్దీన్, సయ్యద్ రసూల్ బాషా, షేక్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు ఏపీజే అబ్దుల్ కలాం

**బోగోలు, మేజర్‌న్యూస్ :** నేటి యువతకు ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహనీయులను ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఇబ్రహీంపేట సెంటర్లో ఉన్నటువంటి అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఎర్ల వెంకటరమణయ్య, దగదర్తి మండల జనసేన పార్టీ మాజీ అధ్యక్షులు దామ నాగరాజు, వ్యాపార సంఘ నాయకులు, మెతుకు ఓం శ్రీ, షేక్ అహ్మద్ భాష, పఠాన్ షకీల్ పెండ్లి రాజేష్, బీద ఆదినారాయణ, ఏసుపాదం, తదితరులు పాల్గొన్నారు.




# తుఫాన్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** తీర ప్రాంతాలలో కావలి రూరల్ సీఐ బి.పాపారావు, బిట్రగుంట ఎస్ఐ కే.భోజ్యా నాయక్, అల్లూరు ఎస్ఐ కిషోర్ బాబు తుఫాన్ సందర్భంగా బోగోలు మండలం లోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు అయిన ముంగమూరు కల్వర్ట్, గోగులపల్లి - ఏనుగులబావి కల్వర్ట్, జువ్వలదిన్నె, తాటిచెట్ల పాలెం, బంగారుపాలెం, ముంగమూరు అల్లూరు మండలం లోని ఇస్కపల్లి పలు ప్రాంతాలను సందర్శించి అక్కడి ప్రజలకు తుఫాన్ పై ముందు జాగ్రత్తల పై అవగాహనా కల్పించారు. మత్స్యకారులను వేటకు వెళ్ళవద్దని అప్రమత్తం చేశారు.

# మద్యం దుకాణం ఏర్పాటు చేయొద్దని ఆందోళన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని అన్నపూర్ణానగర్లో నివాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని ఆ ప్రాంత వాసులు ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయం ఎదుట మంగళవారం నినాదాలతో కూడిన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. తమ ప్రాంతం ప్రశాంతతకు మారు పేరన్నారు. దీంతోపాటు వైద్యశాల, ఐటీఐ కళాశాల ఉండడంతో విద్యార్థులు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగిస్తుంటారన్నారు. అలాంటి ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే, వారి ప్రశాంతతకు భంగం కలగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. గతంలో సైతం మద్యం దుకాణం ఏర్పాటును అడ్డుకొన్నామన్నారు. ప్రస్తుతం లాటరీలో మద్యం దుకాణం దక్కించుకున్న వ్యక్తులు ఈ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటుకు ఓ గదిని చూసి వెళ్లారన్నారు. అలా జరిగితే స్థానికంగా ఇబ్బందులు తలెతు తాయన్నారు. మా ఇబ్బందులను గుర్తించి మద్యం దుకాణం ఏర్పాటుకు అనుమతి ఇవ్వరాదని తెలిపారు. అనంతరం సీఐ లక్ష్మణ్స్వామికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా చేయమని, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మద్యం దుకాణం ఏర్పాటుకు అనుమతి ఇవ్వమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు కంబాల చంద్రశేఖర్‌రెడ్డి, రమేష్, స్థానికులు మల్లికార్జున, వీరారెడ్డి, మాదవరెడ్డి, వెంగళరెడ్డి, రంగయ్య, సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రానికి సర్పంచ్ ఏర్పాట్లు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగర్ మండలం పడమటి కమ్మంపాడు గ్రామానికి చెందిన గిరిజన కాలనీవాసులకు ప్రాథమిక పాఠశాల నందు పునరావాసాన్ని ఏర్పాటు చేశారు. పూరి గుడిసెలలో నివాసం ఉంటున్న 50 కుటుంబాలకు చెందిన కాలనీవాసులకు సర్పంచ్ కత్తి లావణ్య ఆహారపు ఏర్పాట్లు చేశారు. వారికి కావలసిన సౌకర్యాలను, సదుపాయాలను వీఆర్వో అశోక్‌తోపాటు టీడీపీ నాయకులు కత్తి పెంచలయ్య, జనసేన నాయకులు రవి తదితరులు పర్యవేక్షిస్తున్నారు. అవసరమైన వారికి వైద్య సదుపాయం కూడా అందిస్తున్నారు.

# బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడన ప్రాంతం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నిన్నటి దక్షిణ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం మంగళవారం 15 అక్టోబర్ 2024, ఉదయం 8:30 గంటలకు అదే ప్రాంతంలో కొనసాగుతున్నది. ఇది రాగల 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా ప్రయాణించి వాయుగుండంగా నైరుతి బంగాళాఖాతంలో బలపడే అవకాశం ఉంది. ఈ వాయుగుండం తదుపరి 24 గంటల్లో ఇది పశ్చిమ-వాయువ్య దిశగా ప్రయాణించి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వైపు ప్రయాణించే అవకాశం ఉంది. ఒక ఉపరితల ఆవర్తనం దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరానకు దగ్గరలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టంకు 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి, ఎత్తుకు వెళ్ళేకొలది నైరుతి దిశగా వంగి ఉన్నది. నెల్లూరు జిల్లా వాతావరణం నేడు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీవర్షాలు, అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది, ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 40-50 కిలోమీటర్లు గరిష్టంగా 60 కిలోమీటర్ల వేగముతో ఇస్తాయని వాతావరణ శాఖ ఒక ప్రకటనలో తెలిపారు. రేపు : తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఈదురు గాలులు గంటకు 40-50 కిలోమీటర్లు గరిష్టంగా 60 కిలోమీటర్ల వేగముతో తెలిపారు.

# ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు




**కావలి, మేజర్‌న్యూస్ :** భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలను మంగళవారం పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వైద్యశాల నందు స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షులు షేక్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటిగా ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. డాక్టర్ అవుల్ ఫకీర్ లబ్దిన్ అబ్దుల్ కలాం తమిళనాడులోని రామేశ్వరంలో 1931వ సంవత్సరంలో పడవ యజమాని జైన్ లాబ్దిన్- ఆసియమ్మ దంపతులకు పేద కుటుంబంలో జన్మించారు. ఎంతో కష్టపడి పేపర్ బాయ్ నుంచి పనిచేసి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగారు. అబ్దుల్ కలాం బరులు వివాహం చేసుకోకుండా భారత దేశం కొరకు అహర్నిశలు శ్రమించారు. చెప్పండి శాస్త్రవేత్త మిస్సైల్ మాన్‌గా పిలవబడే అబ్దుల్ కలాం పద్మ విభూషణ్, పద్మశ్రీ భారతరత్నతో పాటు 16 గౌరవ డాక్టరేట్లు పొందారని తెలిపారు. అబ్దుల్ కలాం అత్యున్నత భారత పదకొండవ రాష్ట్రపతి పదవికి ఎన్నికల్లో బ్రహ్మాండమైన ఆధిక్యతతో ఎన్నికయ్యారు. నిస్వార్ధగా నిర్వహించి ఆ పదవికి వన్నెతెచ్చారు. అలాగే ఆయన విద్యార్థులకు చెప్పే ఉపమానం చినిగిన చొక్కా అయిన తొడుక్కో- మంచి పుస్తకాన్ని కొనుక్కో- అనే నినాదం విద్యార్థి లోకానికి ఎంతగానో ఆకర్షించిందని కలాం ఒక సందర్భంలో తెలిపారు. అబ్దుల్ కలాం నీతి, నిజాయితీ, నిష్కలంకతో దేశ సేవకై తన జీవితం అంకితం చేశారు. కార్యక్రమంలో రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఎంఈ ప్రసాదరావు, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు అజిత్ బాబు, మధుసూదన్ రావు, సంయుక్త సేవ సంస్థ సురేంద్ర, లోక్సత్తా మాలకొండారెడ్డి, నంది పాటి రమేష్, మాజీ కౌన్సిలర్ ఎస్కే మస్తాన్, కిరణ్ కుమార్, శివ, పిఆర్ఓ ఆనంద్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి రుణపడి ఉంటాం : ఆవుల వాసు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** విడవలూరు మండలంలోని తీర ప్రాంతంలో ఉన్న ప్రజలంతా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి రుణపడి ఉంటామని టీడీపీ నాయకులు ఆవుల వాసు తెలిపారు. కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాల మేరకు రెండు రోజుల నుంచి తుఫాను ప్రభావం ఉన్న ప్రాంతాలను సందర్శిస్తూ, మత్స్యకారు కుటుంబాలకు తానున్నానని హామీ ఇస్తూ, వారి బాగోగులను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. అంతేకాకుండా ఎప్పటికప్పుడు అధికారులను నాయకులను సమన్వయం చేస్తూ ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తమపై ప్రశాంతమ్మ చూపిస్తున్న శ్రద్ధ మరియు వారి కుటుంబాల పట్ల తీసుకుంటున్న జాగ్రత్త చర్యలకు మత్స్యకార కుటుంబాలు ప్రశాంతమ్మకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని విడవలూరు మండలం నాయకులు ఆవుల వాసు తెలిపారు. ఈ ప్రజా సంరక్ష కార్యక్రమంలో స్థానిక నాయకులు రామలింగాపురం పెద్ద కాపు శీనయ్య, గోపి, చిన్ని బాబు, స్కూల్ చైర్మన్ దయా, వెంకీ, రమణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# దేవరపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ అభివృద్దే లక్ష్యంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని దేవరపాలెం గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవరపాలెం గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వారం రోజులపాటు ఈ పల్లె పండగ కార్యక్రమం ఉంటుందన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 18 గ్రామాల్లో 2కోట్ల రూపాయల నిధులతో రోడ్లు, డ్రెయిన్లు, మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నామని, రూరల్ నియోజవర్గ అభివృద్దే లక్ష్యంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పనిచేస్తున్నారు. భవిష్యత్తులో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయటమే మా జెండా.. అజెండా అని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శైలేంద్ర బాబు, టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ యాదవ్, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, పద్మాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, ముత్యంశెట్టి శీనయ్య, తాటిపర్తి బాబు, ఏడుకొండలు, వెంకటేష్, మండల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ నరేష్ సూచించారు. మండలంలోని రామతీర్థం సముద్ర తీరాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం తుఫానుగా మారే ప్రభావం ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని కడలి కల్లోలంగా మారిందని తెలిపారు. ఈ కారణంగా మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళవద్దని సముద్రం ఒడ్డున ఉన్న మత్స్యకారుల వలలు బోట్లను మరింత సురక్షిత ప్రాంతాలకు తరలించి భద్రపరుచుకోవాలని కోరారు. అలల ఉధృతి ఎక్కువగా ఉన్న కారణంగా ప్రజలందరూ సముద్రం వద్దకు కూడా రావద్దని సూచించారు మరో రెండు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న కారణంగా ప్రజలు, లోతట్ట ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## పునరావాస కేంద్రాలను సిద్ధం చేయండి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంత ప్రజలతోపాటు తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస సిద్ధం చేయాలని ఎంపీడీవో నగేష్ కుమారి క్రింద స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో పర్యటించి స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తుఫాను కారణంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రతి ఒక్క అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరినట్లు తెలిపారు. అవసరమైతే ప్రజలను వాహనాల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి మౌలిక వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈమె వెంట వివిధ శాఖ అధికారులు ఉన్నారు.

## విడవలూరులో నేత్రదానం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** విడవలూరు పంచాయతీ పరిధిలోని జాన్ పేటలో నివాసముంటున్న ఎల్లు వెంకయ్య (52) నేత్రాలను ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకయ్య ఆకస్మికంగా మృతిచెందగా ఆయన చివరి కోరిక మేరకు నేత్రాలను మనసేవా సంస్థ సహకారంతో నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్‌కి దానం చేసినట్లు తెలిపారు. ఈ నేత్రాలను ఐ టెక్నీషియన్ వేణు సేకరించినారు.

## వాగులను పరిశీలించిన ఆత్మకూరు డీఎస్పీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్పేట సమీపంలోని నక్కల వాగు గుడిపాడు వద్ద వాగులను మంగళవారం ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్ సంఘం సిఐ వేమారెడ్డిలు పరిశీలించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో ఈ వాగులను పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అవసరమైతే తప్ప ఎవరు బయటికి రావద్దని విద్యుత్ స్తంభాల వద్ద ఉండరాదని సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ సైదులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికార పార్టీ కనుసన్నల్లో లాటరీ ప్రక్రియ

## అధికార పార్టీ నాయకులకే షాపులు : మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో బ్రాందీ షాపులకు సంబంధించిన లాటరీ ప్రక్రియ జరిగిందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మద్యం షాపులు అధికార పార్టీ నాయకులు దక్కించుకున్నారని తెలిపారు. మద్యం దుకాణాలకు సంబంధించి కొత్త విధానాన్ని తెచ్చామని ప్రభుత్వం చెప్పిందని ముందస్తు ప్రణాళిక ప్రకారం స్థానికంగా ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు కనుసన్నల్లోనే లాటరీ ప్రక్రియ కొనసాగిందని ఆరోపించారు. 90శాతం దుకాణాలు టిడిపి నేతలకే వచ్చాయని పేర్కొన్నారు. ప్రణాళిక ప్రకారమే చంద్రబాబు మద్యం దుకాణాల్లో దోపిడీకి తీశారని చెప్పారు. ఎన్నికలకు ముందు మద్యంపై చంద్రబాబు ఎన్నో హామీలు ఇచ్చారని ప్రభుత్వ నియంత్రణలో మద్యం దుకాణాలు నిర్వహిస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, నియంత్రణ కూడా ఉంటుందని చెప్పారు. కొత్త విధానం వల్ల చంద్రబాబుతోపాటు టీడీపీ నేతలకు ప్రయోజనం కలిగించేందుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. సిండికేట్ల వ్యవహారంలో టిడిపి నేతల అనుభవం ఎక్కువని ఆరోపించారు. వైసీపీ హాయంలో బార్లు కేటాయింపులో ఎక్కువ టీడీపీ నేతలకే వచ్చాయన్నారు. ప్రస్తుతం ఎక్కడ దుకాణాలు కేటాయించాలో టీడీపీ నేతలు చెబుతున్నారని, దుకాణం ఎక్కడ ఏర్పాటు చేయలనే విషయాన్ని నోటిఫికేషన్‌లో పేర్కొనలేదని చెప్పారు. ఎమ్మెల్యేలు ఆయా ప్రాంతాలను నిర్ణయించేందు కోసమే ఈ విధంగా చేశారని పేర్కొన్నారు. లాటరీలో దుకాణాలు పొందిన వారి నుంచి ఎమ్మెల్యేలు వసూళ్ళు ప్రారంభించారని ఆరోపించారు. బెల్టు దుకాణాలకు సంబంధించి గ్రామ స్థాయి నేతలు వసూలు చేస్తారని పేర్కొన్నారు. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ విక్రయిస్తే సహించబోమని చంద్రబాబు చెబుతున్నారని చెప్పారు. రూ.99లకే మద్యం ఇస్తానని పేదవాడికి నాణ్యతలేని పద్యాన్ని సరఫరా చేయనున్నాట్లు తెలిపారు. వైసిపి హయాంలో ఒక డిస్టీలరీకి కూడా అనుమతి ఇవ్వలేదని చంద్రబాబు హయాంలో 14 డిస్టిలరీలకు అనుమతి ఇచ్చారన్నారు. మద్యం వ్యాపారులు కమీషన్ ఇస్తేనే దుకాణాన్ని అనుమతిస్తానని టీడీపీ ఎమ్మెల్యేలు బహిరంగంగా చెబుతున్నారు. ఉచిత ఇసుక పేరుతో దోపిడీకి తెర తీసినట్లు అదేవిధంగా మద్యం విషయంలోనూ చేస్తున్నారని ఆరోపించారు. మద్యం విషయంలో టీడీపీ నేతలే అన్నీ నిర్ణయిస్తున్నారని పేర్కొన్నారు. మద్యం పాలసీలో నియమ నిబంధనలు పాటించకుండా ఆలయాలు. పాఠశాలల పక్కనే దుకాణాలు పెడుతున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో బెల్ట్ దుకాణాల లేకుండా జగన్ చూశారని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా సెబ్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాక మద్యం దుకాణాలను కూడా తగ్గించి ప్రాణాలు కాపాడేందుకు కృషి చేశారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న అరాచకాలు చూసి త్వరలో ప్రజలు తిరగబడతారన్నారు. జమిలి ఎన్నికలు వస్తే రెండేళ్ల పాటే ఈ ప్రభుత్వం ఉంటుందని చెప్పారు. అధికారులు కూడా నియమ. నిబంధనలు పాటించాలని చంద్రబాబు శాశ్వతంగా అధికారంలో ఉండరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు.

# వీఎస్‌యూలో ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరు లోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణం లోని ఏపీజే అబ్దుల్ కలాం భవనంలో, ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని, విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. 'ఏపీజే అబ్దుల్ కలాం ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, తెలుగు మీడియంలో చదువుకొని సాదాసీదా జీవన విధానానికి ప్రతీకగా నిలిచారు. ఆయన మహానుభావుడిగా, శాస్త్రవేత్తగా మాత్రమే కాకుండా, భారతదేశ రాష్ట్రపతిగా కూడా ఎంతో మంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధిలో ఆయన చేసిన అపారమైన కృషి 'మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా'గా పేరు తెచ్చింది' అని పేర్కొన్నారు. అయితే విద్యార్థులు అబ్దుల్ కలాంని స్ఫూర్తిగా తీసుకోవాలని, వారి జీవితాన్ని



ఆదర్శంగా ఎంచుకోవాలని ఆయన సూచించారు. 'అయన దేశానికి గర్వకారణం మాత్రమే కాక, దేశాభివృద్ధికి చేసిన విశేష సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి కావాలి' అని ఉపకులపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్.మధుమతి, సహాయక పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి.సుజాత, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం. హనుమారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.బి.సాయినాథ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ జి. విజయ్ కుమార్, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ శ్యామ్ సుందర్ భగవాన్, విశ్వవిద్యాలయ పిడి డాక్టర్ పి.ప్రవీణ్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహన చోదకులకు ఎటువంటి అంతరాయం లేకుండా ఏర్పాట్లు




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఆదేశముల మేరకు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది ఆత్మకూరు బస్టాండ్,రామాలింగాపురం, మాగుంట లేఅవుట్, విజయమహల్ గేట్ వద్ద వాహన చోదకులకు ఎటువంటి అంతరాయం లేకుండా పర్యవేక్షిస్తూ వర్షపు నీటిని ఎప్పటికప్పుడు మోటార్ల సహాయంతో తొలగిస్తునారు. అదేవిధంగా 21వ డివిజన్ పరిధిలోని మాగుంట లేఅవుట్ వద్ద పైపులలో మట్టి పేరుకొని పోయి వర్షపు నీరు ప్రవాహానికి ఆటంకం ఏర్పడడంతో ఇంజనీరింగ్ అధికారులు వెంటనే మిషన్ పవర్ సహాయంతో పైపుల్లో వున్న మట్టిని వెంటనే తొలగించి వర్షపు నీరు సాఫీగా వెళ్లేట్లు చేశారు. ఎంజీబీ మాల్ ముందు ర్యాంప్‌లను జెసిబి సహాయంతో పగలకొట్టడం వలన చుట్టు పక్కల వున్నటువంటి చిన్న కాలువలో వున్నటువంటి పూడిక తీయడానికి, వర్షపు నీరు కాలువల ద్వారా సాఫీగా ప్రవహించేలా చర్యలు చేపట్టి, నరపాల సంస్థ సిబ్బంది వాహన చొద్దకులకు వర్షం నీటి వల్ల ఎటువంటి అంతరాయం కలగకుండా తగు చర్యలు ఏర్పాటు చేపట్టారు.

## కన్యకా పరమేశ్వరి దేవికి ఊంజల సేవ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** గ్రామంలోనీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 12వ రోజు శయనాలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారి మూల విరాట్‌కు ఉదయం అభిషేకము, సహస్రనామార్చన, ఖడ్గమాల, త్రిశతిలతో పూజలు నిర్వహించారు. సాయంకాలం దానిమ్మ గింజలు, బాదం పప్పులు, చెర్రీలతో అందంగా అలంకరించారు. అమ్మవారు శయనాలంకారంలో భక్తులకు కనువిందు చేశారు. అమ్మవారి ప్రతిమను అందంగా పూలతో అలంకరించి, ఊయలలో పరుండబెట్టి ఉభయ కర్తలు, భక్తులు, ఊంజల సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చిన్నారి సుమాంజలి చేసిన నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా తన్నీరు శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## వాగును పరిశీలించిన అధికారులు..



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆల్తుర్తి గ్రామం వద్ద వున్న తిప్ప వాగు గత రెండ్రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మంగళవారం పొదలకూరు సిఐ రాంబాబు, ఎస్ఐ హనీఫ్ స్థానిక అధికారులు, నాయకులతో కలిసి వాగును పరిశీలించారు. వాగుకు రెండువైపుల రాకపోకలు సాగకుండా ముళ్లకంచె వేయించారు. గ్రామస్థులకు, పశువులు మేపుకునే వారికి పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్బీ వర్క్ ఇన్స్‌ఫెక్టర్ రియాజ్, పంచాయతి సెక్రటరీ సురేష్, తెదేపా నాయకులు ఉప్పలమర్తి ప్రభాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఖాదర్ బాషా, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎటువంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం : జిల్లా కలెక్టర్, ఎస్పీ వెల్లడి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తుఫాను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నామని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ వెల్లడించారు. మంగళవారం నగరంలోని పెన్నా బ్రిడ్జి సమీపంలో గండి పడిన రోడ్డును జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం ఇక్కడ పెన్నా రెండో వంతెన పనులు జరుగుతుండటంతో ఇంజనీరింగ్ అధికారులతో పరీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తుఫాను హెచ్చరికలతో అన్ని ముందు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామని, మత్స్యకారులు కూడా ఎవ్వరూ సముద్రంలో వేటకు వెళ్లలేదని చెప్పారు. పెన్నా నదికి పది వేల క్యూసెక్కుల లోపే వరద ప్రవాహం వస్తుండటం వల్ల ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ప్రజలందరూ మరో 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెండు రోజుల నుంచి జిల్లాలో వర్షాలు కురుస్తుండటంతో వరద ప్రవాహ ప్రాంతాల్లో పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు.

# లోతట్టు ప్రాంతాలలో పర్యటిస్తున్న ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్





**కావలి, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత రెండు రోజుల నుండి కావలి పట్టణం, నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమైపోయాయి. అలాగే కొన్ని ప్రాంతాలలో డ్రైనేజీ, గుంటల్లో నీరు నిండిపోయి రోడ్డుమీద ప్రవహిస్తూ ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది ప్రజలు, వాహన దారులు ప్రయాణాలకు ఆటంకము కలగడంతో విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి ఆర్డీఓ ఎస్.వంశీకృష్ణ, మున్సిపల్ కమిషన్ జి.శ్రావణ్ కుమార్ వారి సిబ్బందితో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అలాగే వైకుంఠపురంలో అన్నపుగుంటను ప్రవహిస్తున్న నీటిని దారిమరిచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ముసునూరు, వైకుంటపురం, మందాటి చెరువు, అన్నపుగుంట చెరువు, మర్రిచెట్టు గిరిజన సంఘ కాలనీలో తూము పగిలిపోయి నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని అదుపు చేశారు. అలాగే అక్కడ నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలు తరలించి వారికి కావలసిన ఆహారం, త్రాగునీరు అందిస్తున్నారు. అలాగే సచివాలయం సిబ్బందిని అప్రమత్తం చేసి మెడికల్ క్యాంపులను, స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ, ప్రజలకు ఎక్కడకు కూడా అసౌకర్యం కల్పించకుండా తుఫాన్ భారీ నుండి ప్రజలను అప్రమత్తం చేసి అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. అలాగే పారిశుధ్యం ఎక్కడ లోపంగా ఉందో అక్కడ సిబ్బందితో పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి వ్యాధులు ప్రబలకుండా పుర సిబ్బందితో ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ, ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు చర్యలు చేపట్టారు. అలాగే భారీ వర్షాల కారణంగా ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ప్రజలకు అసౌకర్యం లేకుండా నిరంతరం అధికారుల పర్యవేక్షణలో ప్రజలు ఉన్నారు.

# డీఎస్పీకి జాతీయ రక్తదాన దినోత్సవ పురస్కారం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీధర్‌కు జిల్లా స్థాయి జాతీయ రక్తదాన దినోత్సవ పురస్కారాన్ని కావలి రెడ్ క్రాస్ ప్రతినిధులు మంగళవారం అందజేశారు. జాతీయ రక్తదాన దినోత్సవాల సందర్భంగా ఇటీవల జిల్లా స్థాయిలో అత్యధికంగా రక్తదాతలను సమీకరించిన మోటివేటర్లకు పురస్కారాలను అందజేశారు. గత పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా అత్యధిక సంఖ్యతో రక్తదాన శిబిరం నిర్వహించిన కావలి సబ్ డివిజనల్ పోలీస్ వారు పురస్కారానికి ఎంపిక అయ్యారు. కానీ కావలి డీఎస్పీ శ్రీధర్ తిరుమల బ్రహ్మోత్సవాల ప్రత్యేక విధుల లో భాగంగా అందుబాటులో లేనందున ఆ కార్యక్రమానికి రాలేకపోయారు. తిరిగి కావలికి వచ్చిన కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీధర్‌కు కావలి రెడ్ క్రాస్ ప్రతినిధులు జిల్లా శాఖ తరపున ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ తాను రాయలసీమలో పని చేసే సమయంలో రక్తదాతలతో, రక్తదాన ఉద్యమంతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం వరుసగా 7 సంవత్సరాలు రాష్ట్రస్థాయిలో, రక్తదాతల సమీకరణంలో ప్రథమ స్థానం సాధించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు డి.రవిప్రకాష్, కె.హరినారప రెడ్డి, బియస్ ప్రసాద్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ పీవీ సాయితేజ, జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ పి.సాయికుమార్, ఎమర్జెన్సీ వింగ్ సభ్యులు న్యాయవాది బెజవాడ అభిసాగర్, డాకారపు పుష్యమిత్ర,రెడ్ క్రాస్ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మకూరులో 150 మందిని

### నిరంతరం అప్రమత్తం : ఆర్డీవో పావని

# సురక్షితప్రాంతాలకు తరలింపు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు రెవిన్యూ డివిజన్‌పరిధిలో తుఫీన్ తీవ్రత, భారీ వర్షాల నేపధ్యంలో లోతట్టు ప్రాంతాల్లోని 45 కుటుంబాలకు చెందిన 150 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని స్తానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని తెలిపారు. వాయుగుండం, అల్పపీడనం, తుషాన్, భారీవర్షాల హెచ్చరికలతో ఈనెల 13వ తేదీ నుండి డివిజన్‌లోని యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, తహశిల్దార్లు, విఆర్వోలు, సిబ్బంది, పోలీసులు, ఇతర వివిద శాఖల యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ప్రజలకు అందుబాటులో ఉన్నారని ఆమె వివరించారు. లోతట్టు, పెన్నా, బొగ్గేరు పరీవాహక గ్రామాల్లో పర్యటించామని, అన్నీ ముందస్తు చర్యలు తీసుకున్నామని, ఆత్మకూరులో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. మంగళవారం నాటికి 45 కుటుంబాలకు 150మందిని లోతట్టు ప్రాంతం నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించామని, వారికి అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేశామని పావని తెలిపారు. అనంతసాగరం మండలం పడమటి కంభంపాడుకు చెందిన 10కుటుంబాల వారిని అదే గ్రామంలోని ఎంపీయుపీ స్కూల్‌కు తరలించామని, ఆత్మకూరు మండలం బండారుపల్లికి 5కుటుంబాల వారిని ఎంపియుపిస్కూలుకు, అప్పారావుపాళెంకు చెందిన 15కుటుంబాల వారిని రైతుసేవా కేంద్రానికి, కరటంపాడుకు చెందిన 15కుటుంబాలవారిని అంగన్‌వాడీ కేంద్ర భవనంలోకి తరలించామని ఆర్డీవో పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలు, తీరప్రాంత గ్రామాలపై నిరంతరం నిఘా ఉంచామని, నిత్యావసర సరుకులను సిద్ధంగా ఉంచామని, ఎలాంటి ప్రాణనష్టం జరుగకుండేలా అప్రమత్తంగా ఉన్నామని ఆర్డీవో పావని తెలిపారు. అన్నిమండల కేంద్రాల్లో తహశిల్దార్లు, పోలీసులు, క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా, ప్రజలకు అందుబాటులో ఉన్నారని ఆమె వెల్లడించారు. ఈనెల 13వ తేదీ నుండి మంగళవారంవరకు డివిజన్‌లో 740.4మి.మీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. మరో రెండు రోజుల్లో కూడా భారీ వర్షాలు కురిసేపరిస్థితి ఉందన్న హెచ్చరికలతో తాము అన్నీ జాగ్రత్తలు తీసుకుంటున్నామని పావని తెలిపారు.

## రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకి జయంతి రేపే



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజానికి సందేశాత్మక రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకిమహర్షి అని నెల్లూరు జిల్లా వాల్మీకి బోయ సంఘ అధ్యక్షుడు, జిల్లా బోయసాధికార సమితి కన్వీనర్ నల్లబోతుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వాల్మీకి జయంతిని ప్రతిఏటాలాగానే ఈదపా కూడా గురువారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కనభవనంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమినాడు రాష్ట్రపండుగగా వాల్మీకిజయంతిని జరుపుకుంటున్నామని ఆయన పేర్కొంటూ జిల్లా నలుమూలల నుండి రాజకీయప్రముఖులు, ప్రతినిధులు, అన్నికులసంఘాల ప్రతినిధులు, వాల్మీకి బంధువులు అధికంగా తరలిరావాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. వాల్మీకిమహర్థిస రామాయణాన్ని 23వేల శ్లోకాలతో 7ఖండాలతో రచించారని యన వివరించారు. మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం రామాయణం అని, అమ్మానాన్నల అనురాగం, పుత్రుల అభిమానం, అన్నదమ్ముల అనుబంధం, బార్యాభర్తల సంబంధం, గురుభక్తి, శిష్యానురక్తి, స్నేహఫలం, ధర్మబలం, వినయంతో ఒదగడం, వివేకంతో ఎదగడం తదితరాలుగా జీవిత పార్శ్వాలెన్నింటినో ఈ రామాయణ రచనలో చూపించారని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రపంచసాహిత్యంలోనే ఆదికావ్యం రామాయణమన్నారు. వాల్మీకిమహర్షి రామాయణాన్ని రచించి ఆదికవిగా కీర్తిపొందారన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జరగనున్న వాల్మీకిమహర్షి జయంతి వేడుకలకు అందరూ తరలిరావాలని, జయప్రదం చేయాలని వెంకటేశ్వర్లు, వాల్మీకిబోయసంక్షేమసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు, వెంకట్రావు, ప్రధానకార్యదర్శి బి.సి.కోటయ్య, జిల్లా కమిటీ సభ్యులు శివరామయ్య, వెంకటసుబ్బయ్య తదితరులు కోరారు.

## తడిచిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తడిచిన విద్య స్తంభాలని ముట్టుకోరాదని జిల్లా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ వి.విజయన్ తెలిపారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తడిసిన చేతులతో స్టార్టర్లు, మోటార్లు ముట్టు కోరాదన్నారు. విద్యుత్ లైన్‌కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదని, విద్యుత్ లైన్‌కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోరాదని, బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలన్నారు. కరెంటుకు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు. చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలన్నారు. ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయ కూడదని, గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదని, ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను. వర్షం పడుచున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, కంప్యూటర్‌ల యొక్క స్విచ్‌లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుందన్నారు. లైన్ క్రింద సెల్‌ఫోన్ మాట్లాడ కూడదన్నారు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ డ్యామేజ్ అయినచో సంబంధించిన విద్యుత్ సబ్‌స్టేషన్, జేఎల్ఎం, ఏఎల్ఎం, ఎల్ఎం, ఏఈ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.

### పునరావాస కేంద్రాలలో..

## అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి

*(మొదటి పేజీ తరువాయి)*

జేసీబీల సహాయంతో నగర వ్యాప్తంగా జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత, ప్రధాన కాలువల ద్వారా వర్షపు నీటి పారుదలకు చేపట్టిన పూడికతీత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నగరవ్యాప్తంగా ఉన్న పెద్ద హోర్డింగులను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు గుర్తించి ప్రమాదకరమైన స్థితిలో ఉన్న వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ప్రచారం కోసం వినియోగిస్తున్న ఫ్లెక్సీలు, పోస్టర్లు ఇతర హోర్డింగులు గుర్తించి వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ నిబంధనల మేరకు లేకుండా మురుగునీటి కాలువలపై నిర్మించిన రాంపులు, మెట్లు, ఇతర నిర్మాణాలను అవసరమైన చోట జెసిబి బ్రేకర్స్ ద్వారా పగులకొట్టి వర్షపు నీరు పారుదలకు ఎటువంటి అడ్డంకులను లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. వెటర్నరీ వైద్యుని నేతృత్వంలో భారీ వర్షాలకు ఇబ్బంది పడుతున్న వీధి జంతువులను గుర్తించి వాటికి తగిన రక్షణ ఏర్పాటు చేయాలని, అవసరమైన వాటిని సురక్షిత ప్రాంతాలకు, పశుశాలలకు తరలించాలని కమిషనర్ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ నగర వ్యాప్తంగా వర్షాలకు దెబ్బతిన్న చెట్లు, చెట్ల కొమ్మలను తొలగించాలని కమిషనర్ హెల్త్ ఆఫీసరు, సిబ్బందిని ఆదేశించారు.

# విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్, ఉమ్మడి నెల్లూరు జిల్లా సైక్లోన్ నోడల్ ఆఫీసర్ కె.ఆదిశేషయ్య మంగళవారం గూడూరు డివిజన్లో తుఫాన్ ముందస్తు చర్యలు, సహాయ కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా మనుబోలు సెక్షన్ ఆఫీస్‌లో సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్‌ను అడిగి ముందస్తు చర్యల గురించి తెలుసుకున్నారు. తరువాత గూడూరు డివిజన్ ఆఫీస్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేంద్ర రెడ్డితో గూడూరు డివిజన్‌లో తీసుకుంటున్న ముందస్తు చర్యలు గురించి తెలుసుకుని తరువాత సీజీఎం మాట్లాడుతూ గూడూరు డివిజన్‌లో సైక్లోన్ ముందస్తు చర్యలు అన్ని చెప్పట్టి ఉన్నారని ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే చర్యలు చేప్పట్టేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.పోల్స్ ముందుగానే సెక్షన్ ఆఫీస్ లల్లో ఉంచుకోవాలని తెలిపారు. సెల్ ఫోన్ ఛార్జింగ్ ఉంచుకోవాలని కమ్యూనికేషన్ చాల ముఖ్యమని తెలిపారు. వినియోగదారులు ఏ సమస్య వచ్చిన వెంటనే కంట్రోల్ రూమ్స్‌కు గాని, టోల్ ఫ్రీ నంబర్స్ 1912కు గాని 1800 42515 5333కు కానీ, వాట్సప్ నెంబర్ 9133331912కు తెలుపవచ్చని తెలిపారు. సైక్లోన్స్ సంభవించి నప్పుడు మన సంస్థ అవ సరం ఎక్కువుగా ఉంటుందని కాబట్టి ప్రతి ఉద్యోగి హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండి వెంటనే విద్యుత్‌ను పునరుద్ధరణ చేయవలసి ఉంటుందని తెలిపారు. టీమ్స్ ఎక్కువుగా ఏర్పాటు చేసుకోవాలని మ్యాన్ పవర్ ఎక్కువుగా ఉంచుకోవాలని తెలిపారు. చిల్లకూరు సబ్ స్టేషన్‌లో విద్యుత్ సిబ్బందితో సమావేశం అయినారు. తరువాత కోట సబ్ డివిజన్ అధికారులతో రివ్యూ మీటింగ్‌లో పాల్గొనడం జరిగింది. గూడూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేంద్రరెడ్డి, గూడూరు టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, కోట సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. చిన్నయ్య, మనుబోలు అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్, చిల్లకూరు అసిస్టెంట్ ఇంజనీర్ శేషాద్రి, పొలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## కలువాయిలో వరుస దొంగతనాలు



**కలువాయి, మేజర్‌న్యూస్ :** వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. రెండు రోజుల క్రితం జరిగిన దొంగతనం మరువక ముందే అదే వీధిలో తాళం వేసిన ఇంట్లో ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ చేశారు. కలువాయి పట్టణంలోని బజారు వీధిలో శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి బెంగుళూరుకు వెళ్లడంతో దొంగలు ఆ ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 90 వేలు నగదు, రెండు సవర్లు బంగారు అపహరించుకొని వెళ్లారు. వెండి వస్తువుల వివరాలు తెలియాల్సి ఉంది. శ్రీనివాసులురెడ్డి ఇంట్లో పని చేసే పని మనిషి ఎప్పటి లాగే రోజు ఇంటి ముందు ముగ్గు వేసి వెళ్తుంతుండేది, ఎప్పటిలాగే ఈరోజు ఉదయం ఇంటి వద్దకు వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి ఇంటి యజమాని శ్రీనివాసులు రెడ్డి కి తెలుపగా పక్కనే ఉన్న ఇంటి యజమాని బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.. పోలీసులు వచ్చి ఇంట్లో చూడగా బీరువాలో ఉంచిన నగదు, బంగారం, వెండి దోచుకొని వెళ్లారు. ఇంటి యజమాని బెంగుళూరు నుంచి కలువాయి కి బయలుదేరారు. దీనిపై కలువాయి ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**గ్రామాలు అభివృద్ధి చేయాలంటే..**

# ఉమ్మడి కూటమి ప్రభుత్వానికే సాధ్యం



**ఎమ్మెల్యేకు అడుగడుగున ఘన స్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు**

**మండలానికి రూ.2.36కోట్లు నిధులు మంజూరు**

**ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత గానో కృషి చేస్తుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. మంగళవారం వరికుంటపాడు మండలం విరువురు పంచాయతీ పరిధిలోని నార్త్ కొండాయపాలెం మంగళవారం పల్లె పండుగ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు, తెలుగు యువత అధ్యక్షులు బుజ్జీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు పూలమాలలతో స్వాగతం పలికారు. చత్రపతి శివాజీ విగ్రహానికి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నార్త్ కొండయ్య పాలెం, ఎస్సీ కాలనీ సీసీ రోడ్లకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉదయగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమం గ్రామ అభివృద్ధి కోసం నిర్వహించిందని తెలిపారు.ఉపాధి హామీ పథకంలో భాగంగా నార్త్ కొండాయపాలెం, ఎస్సీ కాలనీలో ఎనిమిది లక్షల 40 వేల రూపాయలకు సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిగిందని తెలిపారు. వరికుంటపాడు మండలానికి 2.36 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల వ్యవధిలో గ్రామాలను అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో గ్రామ అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని తెలియజేశారు. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, పంచాయతీ వ్యవస్థ ఎంత నిర్వీర్యం చేసిందని ఏదేవా చేశారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ఉన్న గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కొనియాడారు. అదేవిధంగా కొండాయపాలెం ఎస్సీ కాలనీలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రారంభించారు. ఎన్నికలలో హామీల్లో భాగంగా తెలుగు యువత కార్యదర్శి ముజ్జే లక్ష్మీనారాయణ సొంత నిధులతో ఉచిత వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రమైన కనియంపాడు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకల సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రాతిస్తాత్మకంగా నిర్వహించిన పల్లె కార్యక్రమంలో భాగంగా కనియంపాడు గ్రామానికి ఏడు లక్షల రూపాయలతో సిసి రోడ్లు మంజూరైనట్టు తెలిపారు. గ్రామాలలో ఎన్నడలేని విధంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టుతున్న ఏకైక ప్రభుత్వం ఉమ్మడి కూటమి ప్రభుత్వం అని తెలియజేశారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా త్వరలోనే సమస్యలన్నిటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర,మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, యూనిట్ ఇన్‌చార్జ్ పోక మహేష్, బిజెపి మండల కన్వీనర్ ప్రభాకర్, జనసేన పార్టీ అధ్యక్షులు రసూల్, ఎంపీడీవో వేణుగోపాలరావు, తహసిల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్, డిఈ మణికుమార్, ఏపీడిఓ గాయత్రి దేవి, కొనిగిపోగు వెంగయ్య,నూనె ప్రసాద్, ఆరికొండ వెంకటరత్నం, కాలే రామాంజి, చిన్న లక్ష్మయ్య, కాలే వెంకట్రావు, హజరత్ బాబు, కాలే పెదమాల కొండయ్య, చిందే ప్రసాద్ మద్దినేని వెంగళరావు, పొద మాధవరావు, వెంగళరావు, శివరామిరెడ్డి, శివారెడ్డి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఐక్యత భవన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక జండా చెట్టు సెంటర్లో ఉన్న భారతరత్న ఏపీజె అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలను బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్, రాష్ట్ర బీసీ గౌరవ ఉపాధ్యక్షులు ఉరిటీ గోవింద్ ప్రధాన కార్యదర్శిని వరప్రసాదరావు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మైనారిటీ కమిటీ మెంబర్ ఐ. సాయిప్రసాద్, గుండ్లపల్లి మురళి యాదవ్ బీసీ నాయకులు మంగళవారం అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రములో రామేశ్వరంలో 1931లో సంవత్సరంలో జన్మించారు. తను చిన్నతనం నుండి ఎంతో కష్టపడి పనిచేసి, ఇష్టపడి మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించారు. భారత దేశ అభివృద్ధి పేరు ప్రతిష్ట కొరకు అహర్నిశలు కృషి చేశారు చిప్పని శాస్త్రవేత్తగా మిస్సైల్ మిస్సైల్ మాన్‌గా పేరు తెచ్చుకున్నారు. ఆయన చేసిన సేవలకు ప్రభుత్వం గుర్తించి పద్మం శ్రీ పద్మ విభూషణ్ భారతరత్నతో పాటు కొన్ని గౌరవ డాక్టరేట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. భారత పదకొండవ రాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికల్లో అఖండ మెజార్టీతో ఎన్నికై అంకితభావంతో నిస్వార్థంగా రాష్ట్రపతిగా పనిచేశారు. రాష్ట్రపతి విరమణ తర్వాత తాను ఉపాధ్యాయ వృత్తిని సేకరించి ఎంతో ఇష్టంగా విద్యార్థిని, విద్యార్థులకు పాఠాలు నేర్పారు. ఆయన నీతి, నిజాయితీ, నిష్కలంకంతో దేశ సేవకు తన జీవితాన్ని అంకితం చేశారని, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని జీవించాలని వారు తెలిపారు.

## 49.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తుపాన్ ప్రభావంతో ఉదయగిరి మండలంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 8 గంటల వరకు 49.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అనంతరం సాయంత్రం వరకు ఆకాశం మేఘావృతమైనా చినుకు రాలలేదు.

# వర్షాలు, వరదల సమయంలో ప్రజల వెన్నంటే ఉంటాం

- వరద ప్రభావిత ప్రాంతాల్లో కాకాణి పర్యటన
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి





**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాలను మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. వెంకటాచలం మండలంలోని జగనన్న కాలనీలో నూతనంగా ఇళ్లప్లాట్లు కేటాయించి, ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల కుటుంబాలతో మాట్లాడి, క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి కాకాణి. జగనన్న ఇళ్లతో, తాము వరదల సమయంలో వలసలు వెళ్లే అవసరం లేకుండా, పిల్లలు, వృద్ధులతో తాము నిర్మించుకున్న తమ సొంత ఇళ్లలోనే క్షేమంగా ఉన్నామంటూ మహిళలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సేవలు అందించడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని, అధికారం ఉన్నా, లేకపోయినా, పదవులు కోల్పోయినా ప్రజాసేవ విషయంలో మాత్రం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి, సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో పర్యటించి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశామని, నెల్లూరు జిల్లాలో విపత్తు సమయంలో అధికా రులు, అధికార పార్టీ నాయకులు పరిపాలనను గాలికి వదిలివేసి, మద్యం షాపుల కేటాయింపులో బిజీబిజీగా ఉండటం దౌర్భాగ్యమన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పేదలకు అత్యంత విలువైన స్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించి ఇవ్వడంతో ఆ కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని, వెంకటాచలం మండల కేంద్రంలో చిన్నపాటి వర్షాలకు ఇల్లు కురిసి, ఇళ్లలోకి నీళ్లు వచ్చి దుర్భరమైన జీవితం గడిపిన ఎస్టీ కుటుంబాలు, ఈరోజు సంతోషంగా జగనన్న కాలనీలో సొంత ఇళ్లు కట్టుకొని ఉండటం ఆత్మసంతృప్తి కలిగించే విషయమన్నారు. భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిరంతరం సేవలు కొనసాగిస్తామని, జిల్లా ప్రజానీకానికి ముఖ్యంగా సర్వేపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా, వెంటనే స్పందించి, సకల చర్యలు చేపడుతా మన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజలు, కందుకూరు నియోజకవర్గంతో సహా ఎటువంటి విపత్కర పరిస్థితి సంభవించినా, ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, ఎటువంటి భయాందోళనలు లేకుండా ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు.

# 48 గంటల పాటు అందరూ అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో మరో 48 గంటల పాటు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. మంగళవారం నెల్లూరు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో గడచిన 24 గంటల్లో 80 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయిందన్నారు. జిల్లాలో 11 మండలాల్లో 100 మిల్లీమీటర్లు పైగా వర్షపాతం నమోదయిందన్నారు. జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రజల ప్రాణ ఆస్తి నష్టం జరగలేదని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రజలందరూ కూడా మరో 48 నుండి 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. భారతీయ వాతావరణ శాఖ మరో 48 గంటల పాటు భారీ వర్షాలు కురుస్తాయని సూచనల మేరకు ప్రజలందరూ కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లాలో భారీ వర్షాలను ఎదుర్కొనేందుకు యంత్రాంగం అంతా కూడా సిద్ధంగా ఉందని ఆయన తెలియజేశారు. జిల్లాలో అధికారులందరూ కూడా పనిచేసే చోటే ఉండాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైన చోట సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. ఇతర లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను తరలించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు. జిల్లాలో కావలి, ఆత్మకూరు, సంగం మండలాలలో తుఫాను పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాలలో ప్రజలకు ఆహారం, త్రాగునీరు, పాలు అన్ని రకాల సౌకర్యాలు అందించడానికి తీసుకున్నామని ఆయన చెప్పారు. తుఫాను నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు సహాయం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు



చేశామని ఆయన చెప్పారు. జిల్లాలో సోమశిల జలాశయం 78 టీఎంసీల సామర్థ్యం ఉందని, ప్రస్తుతం 52 టీఎంసీలు వున్నాయని, వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన తెలియజేశారు.

# గ్రామాల్లో బెల్టు షాపులు పెట్టొద్దు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో మద్యం బెల్టుషాపులు ఏర్పాటు చేసి వివాదాల చిచ్చు రేపొద్దని సీపీఎం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ లాటరీలో మద్యం దుకాణాలు దక్కించుకున్న వారు గ్రామాల్లో బెల



షాపుల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. ప్రశాంతతకు మారుపేరైన గ్రామాల్లో బెల్టుషాపులు ఏర్పాటు చేసి వివాదాలకు ఆజ్యం పోయవద్దన్నారు. అదే జరిగితే సీపీఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4నెలలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక గాలికొదిలేసిందన్నారు. విచ్చలవిడిగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి ధరలు తగ్గించాం.. అధికంగా తాగడంటూ చెప్పడం దారుణమన్నారు. ఇప్ప టికే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎల నాయకులు గుజ్జుల మల్లికార్జున లక్ష్మీనరసయ్య, కోడె రమణయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇదేమి.. ఘోరం రా.. నాయనా

# పెట్రోల్లో నీరు కల్తీ

- జియో రిలయన్స్ పెట్రోల్ బంక్‌లో





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలం రామన్నపాలెం జియో రిలయన్స్ పెట్రోల్ పంప్‌లో పెట్రోల్‌ల్లో నీరు కల్తీ చేయడంతో వినియోగదారులు పెట్రోల్ బంక్ యజమానిపై గొడవకు దిగారు. మంగళవారం వినియోగదారులు పెట్రోల్‌ను పట్టించుకునేందుకు వివిధ వాహనాలు పెట్రోల్ బంకులో పట్టించుకోవడం జరిగింది. అయితే.. నీరు కలిసిన పెట్రోల్ కొట్టించుకోవడంతో ఆగిన 5 కార్లు, 20కి పైగా బైక్‌ల ఇంజన్లు స్టక్ కావడంతో దీంతో స్కూటర్లు, కార్లు స్టార్ట్ కాకుండా ఆగిపోవడం జరిగింది. ఆగిన వాహనాల రిపేర్ ఖర్చులు పెట్రోల్ పంప్ సిబ్బందే భరించాలని డిమాండ్ చేస్తున్న వాహన దారులుడిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీస్ అధికారులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని పెట్రోల్ బంకులో జరిగిన విషయాన్నిపూర్తిగా పరిశీలించారు. ఇదిలా ఉంటే నీరు కలసిన పెట్రోల్ పంప్‌ని విజిట్ చేసి ఎటువంటి చర్యలు తీసుకోకుండా కోవూరు తహసీల్దార్ వెళ్లడంతో వినియోగదారులు ఉన్నతాధికారుల దృష్టికి పెట్రోల్ బంకులో జరుగుతున్న బోగోతాన్ని తీసుకుని వెళ్లారు. విచారణలో పెట్రోల్ నీళ్లు కలిసినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## వీలైనంత వరకు పూడికను తీస్తున్నాం : కమిషనర్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** వర్షం ముప్పు ఉందని వాతావరణశాఖ తెలియజేయడంతో రెండు రోజు లుగా నగరంలో చెదురు మధురుగా వర్షం కురుస్తుంది. నెల్లూరు నగరం లోని ప్రధాన పంట కాలువలు పూర్తిగా వ్యర్థాలతో నిండి పోయా యి. గతంలో వచ్చిన వరదలు నగరానికి నీటముంచాయి. ఈ పరి స్థితులను దృష్టిలో ఉంచుకొని ఇటీవల మంత్రి నారాయణ కాలువ లలోని పూడికను



తొలగించమని ఆదేశించడం తెలిసిందే. ఈ క్రమంలో కొన్ని కాలువలలో కాంట్రాక్టర్లు కాలువలలో వీలైనంత వరకు పూడికను తీస్తున్నారని కమిషనర్ పనులను పర్యవేక్షణ చేస్తున్నారు. గత రెండు రోజులుగా ఓమోస్తురు వర్షం కురుస్తున్న నేపథ్యంలో ప్రధాన అండర్ బ్రిడ్జెస్ క్రింద నీరు నిల్వ కుండా మోటార్లు అమర్చి నీటిని తొలగిస్తున్నారు.
నగర నడ్డి బొడ్డులో ఎటు చుసిన మురుగు నీరు.. వర్షం వస్తే నగరంలోని ప్రధాన ప్రాంతా లైన గాంధీ బొమ్మ సెంటర్. కనక మహల్ సెంటర్ పొగతోట తిప్పరాజు వారి వీధి ఆచారి వీదుల వర్షపు నీటితో జలమయం అవుతున్నాయి. వర్షపు నీరు పోయేందుకు విలు లేదు. సైడ్ కలువలపై పక్కా నిర్మాణాలు చేసిఉండటం చాలా ఇబ్బందిగా మారింది. కాలువ పై నిర్మాణాలు జరిగే సమయంలో కార్పొరేషన్‌కి పిర్యాదు చేస్తే టౌన్ ప్లానింగ్ అధికారులు చూడాలని లేదు ఇంజినీరింగ్ శాఖ చూడాలని వాదిస్తూ సమస్య ను పట్టించుకోవడం లేదు. కేవలం వర్షాలు భారీగా కురుస్తాయని హెచ్చరికలు వచ్చినప్పుడు తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని నగర ప్రజలు అంటున్నారు.

## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా ఎన్ఎండి ఫరూఖ్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ఇన్‌చార్జ్ మంత్రులను నియమించి మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా మైనారిటీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్‌ను నియమించింది. అదేవిధంగా నెల్లూరు జిల్లాకు చెందిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిను ప్రకాశం జిల్లాకు, మునిసిపల్ శాఖ మంత్రి పొంగురు నారాయణను కాకినాడ జిల్లాకు ఇన్‌చార్జ్ మంత్రులుగా నియమించారు.